# కిం కర్తవ్యం

**–డాక్టర్ ప్రసాద్ కల్లూరి**

"ఏంటో రాధా! రేపటి ఉదయం సంగతి తలచుకుంటుంటేనే నిద్రపట్టడం లేదు. ఎలా గట్టెక్కుతామో, అంతా ఆ దేవుడికే తెలుసు..." అన్నాడు కృష్ణ, పక్క సర్దుతున్న రాధతో.

"అవునండీ. ఎటొచ్చీ మీరు బయటపడ్డారు, నేనేమో లోలోపల నలుగుతున్నాను. అంతా సవ్యంగా జరిగితే, నడిచి కొండకు వస్తానని మన ఇలవేల్పు వెంకన్నకు మొక్కుకున్నానండి..." అంది, తలగడలకు గలీబులు తొడుగుతూ.

ఇద్దరి మొహాల్లోనూ ఏదో తెలియని టెన్షన్.

తుఫాను ముందరి ప్రశాంతత అంటే, బహుశా అదేనేమో.

అప్పుడే ముందు గదిలోని గడియారం, పన్నెండు కొట్టింది. అందరూ ముసుగుదన్ని పడుకున్న సమయం. రాధాకృష్ణలకు మాత్రం జాగారం తప్పలేదు.

తలతిప్పి, పక్కనే వున్న మంచం వైపు చూశారిద్దరూ.

అమాయకంగా నిద్రపోతున్నాడు కొడుకు, నాలుగేళ్ళ నవీన్. అదృష్టమంటే వాడిదే, ఎంచక్కా పడుకున్నాడు... అనుకున్నారిద్దరూ.

ఆ రాత్రి ఎలా తెల్లవారిందో, వారికే తెలియదు.

కాంపౌండ్‌లోకి అడుగుపెడుతూనే, అప్రయత్నంగా అన్నాడు కృష్ణ ఆ బిల్డింగును చూసి "గార్గియస్. రాధా, అద్భుతంగా వుంది కదూ వాతావరణం" అందుకు అవునన్నట్లుగా తల వూపింది రాధ.

ఎటు జూసినా ముచ్చటగా ముస్తాబుచేసిన పిల్లలు. వాళ్లని ఎంతో మురిపెంగా పెంచుతున్న తల్లిదండ్రులు. అద్భుతమైన, ఆహ్లాదకరమైన యాంబియన్స్.

అయితే,

అటువంటి వాతావరణంలోనూ, అందరి ముఖాల్లో ఏదో చెప్పలేని యాంగ్జయిటీ.

"అవుట్‌కం ఏ విధంగా వుంటుందోనని."

ముందుగానే తెలుసు గనుక, అందరూ వెళ్ళి సెంట్రల్లీ ఏర్ కండిషన్డ్ ఆడిటోరియంలో కూర్చున్నారు. వాలంటీర్ల సహాయంతో అలాటెడ్ సీట్లు గుర్తుపట్టడం ఏమీ కష్టమనిపించలేదు.

అయిదు నిముషాల తరువాత, ఒక వాలంటీర్ డ్రింక్స్ ఆఫర్ చేశాడు.

అప్పటికే నాలుకలు తడారిపోయి వుండటంతో, తీసుకుని గబగబా తాగేశారు, రాధాకృష్ణలు.

డయాస్‌కు ఒకవైపు, క్రింద కూర్చున్న ఆడియన్స్‌కి కనబడేలాగ పెద్ద డిజిటల్ స్క్రీన్ అమర్చారు.

డయాస్ మీద మధ్యగా అమర్చిన టేబుల్, దాని మీద సాంట్రాన్ కంప్యూటర్. టేబుల్‌కి ఇవతలివైపు మూడు కుర్చీలు.

కంప్యూటర్ మానిటర్ ఎదురుగా కూర్చుని వైస్ ప్రిన్సిపాల్ వైదేహి.

అంతా వచ్చి సెటిలయ్యేటప్పటికీ, పదకొండు గంటలయ్యింది. వెంటనే వైస్ ప్రిన్సిపల్ మైక్‌లో అనౌన్స్ చేసి, తలుపులన్నీ మూయించేసింది.

గొంతు సవరించుకుని అడ్రస్ చేయడం మొదలు పెట్టింది, వైదేహి, ది వి.పి. (వైస్ ప్రిన్సిపాల్).

"డియర్ పేరెంట్స్,

ఎ హార్టీ వెల్‌కం టు యు. మీరంతా మా మీద, మా సంస్థ మీద ఎంతో నమ్మకంతోను, గౌరవంతోను శ్రమకోర్చి ఇంత దూరం వచ్చారు. అందుకు వైస్ ప్రిన్సిపాల్‌గా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

మా "తక్షశిలా విద్యా నికేతన్" రెండు దశాబ్దాలుగా విద్యా రంగంలో విలువలతో కూడిన విద్యను అందించడంలో గొప్ప పేరు సంపాదించిన విషయం మీకందరికి తెలుసు.

మీరు చూపుతున్న ఆదరణే అందుకు నిదర్శనం.

అందుకే, ఈరోజున మేము నిర్వహించే యల్.కె.జి. అడ్మిషన్‌లకి వి.పి.గా వున్న నేనే స్వయంగా ఇంటర్వ్యూ చేయడానికి వచ్చాను.

ఇందుకు కారణం, మాంటిస్సోరి విధానంలో నేను ప్రత్యేకంగా శిక్షణ పొందాను.

ఇక కాలయాపన లేకుండా ఇంటర్వ్యూ ప్రారంభిస్తాను.

మీరు ఈ డిజిటల్ స్క్రీన్ మీద కనబడే వివరాలను అనుసరించి, మీ చిన్నారులను తీసుకుని డయాస్

మీదకు రావాలి. బ్రీఫ్‌గానే వుంటుంది ఇంటర్వ్యూ- అంటూ ముగించి తన మానిటర్ ముందు వెళ్లి కూర్చుంది.

ముందుగానే అంతా ఫీడ్ చేసి వుండటంతో, కీ ఆపరేట్ చేయగానే స్క్రీన్ మీద అన్ని వివరాలు వస్తు న్నాయి.

ప్రతి నిముషం పెరుగుతున్న టెన్షన్. అప్పటికే రెండుసార్లు కర్చీఫ్‌తో ముఖం తుడుచుకున్నాడు "రాధా కృష్ణ"గా పిలవబడే కృష్ణ. అయిన వాళ్ళంతా శ్రీమతి పేరును అతని పేరుతో మిళితం చేసి, సరదాగా అలా పిలుస్తుంటారు.

రాధ మాటిమాటికి రెండు చేతులూ జోడిస్తూ, ఎవరూ చూడకుండా దణ్ణాలు పెట్టసాగింది, దేవుడికి.

మొత్తంమీద పెద్ద ఇబ్బంది లేకుండానే, పన్నెండుం పావుకు వచ్చింది, వారి వంతు.

భగవంతుని మీద భారం వేసి, డయాస్ మీదకు చేరుకున్నారు.

మధ్య కుర్చీలో లిటిల్ ప్రిన్స్ నవీన్ ఆసీను డయ్యాడు.

అటు, ఇటు ఉత్సవ విగ్రహాల్లా రాధా, కృష్ణలు.

అయిదు నిముషాల పాటు పరస్పర పరిచయాలు, వివరాలను సిస్టంలో ఫీడ్ చేయడం పూర్తయ్యాయి.

పెప్సొడెంట్ యాడ్‌లా పళ్ళికిలిస్తూ.

"వెల్ పేరెంట్స్, మీ బాబును బాగా ప్రిపేర్ చేశా రనుకుంటను" అంది వైస్ ప్రిన్సిపాల్, ముక్కు కొనకు జారిన రీడింగ్ గ్లాసెస్ సరిజేసుకుంటూ.

"ఫరవాలేదు మేడం. బాగానే ప్రిపేర్ చేశాం" అన్నాడు కృష్ణ.

"నాదీ అదే డైలాగ్. తెలుగులో"లా ఎక్స్‌ప్రెషన్ ఇచ్చింది రాధ.

"అయితే నేనిక స్టార్ట్ చేస్తాను" అంటూ నవీన్ వైపు చూస్తూ, అడిగింది వైదేహి.

"హలో నవీన్, వుచ్ ఈజ్ ద సీక్రెట్ ఆఫ్ యువర్ ఎనర్జీ" అంది.

ఏమాత్రం తడబడకుండా "బూస్ట్" అన్నాడు ముద్దుగా.

"సరే, తేలికగా తెలుగులో అడుగుతాను" అంటూ "బంగారూ, నీకు అ, ఆలు ఏమన్నా తెలుసా" అంది.

ఏ మాటకామాట, రాధా కృష్ణలు ఇద్దరూ అబ్బుర పడ్డారు, మాతృభాషను మరవనందుకు.

వాల్లీ హేంగోవర్‌లో వుండగానే, అందుకున్నాడు నవీన్.

"అ అంటే, అమలాపురం
ఆ అంటే ఆహాపురం
ఇ అంటే ఇచ్ఛాపురం"

అదృష్టంకొద్దీ అంతవరకే గుర్తుకు వచ్చి, అంత టితో ఆపేశాడు.

పేరెంట్స్ ముఖం వైపు చూసింది, వి.పి., వైదేహి.

కుంపట్లో కాలిన కుమ్మెంకాయలా మాడిపోయాయి వారి మొహాలు.

సరదాగా టి.వి. చూస్తున్నాడని అనుకున్నారు గాని, ఇంతలా ఫాలో అవుతున్నాడని 'ఏనాడూ' అను కోలేదు.

నెక్స్ట్ పార్ట్, "విజువల్స్"ను గుర్తించడం.

తన ముందున్న ఇంగ్లీష్ మాగజైన్ తీసి కొన్ని బొమ్మలను చూపించింది, వి.పి.

మొదట చక్కగా చిన్నపిల్లల యాడ్సే గుర్తుపట్టాడు.

పేజీ తిప్పేలోపు, జరిగిందో సంఘటన.

అక్కడ ప్రింట్‌జేసి వున్న "డైజీ డీ" యాడ్ చేత్తో పాయింటవుట్ జేసి, వెంటనే తడువుకోకుండా తన తల్లి గుండెలవైపు చూపించాడు.

రాధ సిగ్గుతో చితికిపోయింది.

## ధర్మ ప్రస్థానం

మనమే... కోరిక కోరినా...
ధర్మ సమ్మతం కావాలి
లేకుంటే... ఆ కోర్కెల ఫలం
కుక్కలు చింపిన విస్తరి
దాశరాజు దురాశతో...
కోరిన కోర్కెల ఫలితం
కుంతీదేవి వర పరీక్షకు
సాహసించిన నడవడి ఫలం
మనందరికీ... సుస్పష్టం
అధర్మ ప్రస్థానంతో...
విషాద రాగాలాపన
నిత్యం నిరతం 'ధర్మతేజం'

**-అజీజ్**

కృష్ణ ఇబ్బందిగా ఫీలయ్యాడు.

తను రాధను ఎన్నోసార్లు హెచ్చరించాడు, నవీన్ చిన్న పిల్లవాడైనా ఎక్స్‌పోజర్ ఎక్కువని, అందుకే వాడి ఎదురుగా 'బ్రా' లాంటివి వేసుకోవద్దని.

మనం అనుకోవచ్చు, వాళ్లు పిల్లలని. కానీ, మీడియా వల్ల వాళ్ళకి వయసుకు మించిన అవేర్‌నెస్ ఏర్పడుతున్నది.

దీని ఫలతమే, ఏడో క్లాసు చదివే ఆడపిల్లలు సైతం "గర్భవతులవుతుండటం."

దీని ఫలితమే వాళ్లు మాట్లాడే "ముదురు" మాటలు.

## మహో కవి

తన కవితలలో నిండి జీవించి యుండును
మహో కవి తానున్నను లేకున్నను
కదలికలాగి ఒడలు కట్టెగా మారినను
మరణము లేదు ఆతని భావ శరీరములకు
క్షణ భంగురమైన దేహముననే
ప్రభవించును స్థిరముగ నిలచు స్ఫురణలు
ఊపిరిలాగు నది తోలు తిత్తికి
ఊహల ఊసులుగ మార్చు ఉత్తమునికి కాదు
నిశ్శబ్దమున జనించు తలపులు
అగును శబ్దార్థ భరిత కావ్యములు
పవళించినను తాను దీర్ఘ నిద్రకై
శయనించి యుండును కవితా శాయిపై
నిలచి ఉండును ఆడిన పలుకులు
లేకపోయినను పలికిన పెదవులు
ప్రకృతి ఆతని చెలి
సలుపును పదములతో కేళి
ప్రవహించు గోదావరి
పొంగు నీలి సంద్రము
ఇముడు నాతని గురులఘువుల
అవ్యక్త ఆత్మజనిత
చైతన్య దీప్తి కవీశ్వరుడు
సాహతీ తాతల తండ్రుల మించు మనుమడు
రసికులైన నాగరికులు
స్మరింతురు ఆ కమ్మని కవితలు
ఇంపార గానము చేతురు
కవి హృత్కమల దివ్య వికాసములు

–ఎం. వారణాసి రామబ్రహ్మం

ఏ టీవీ ఐనా, ఒక వ్యాపారం. ఎలా క్యాష్ చేసుకోవాలో బాగా తెలుసు.

ఛానెళ్ల వారికి తెలుసు, సగటు మనిషికి నేడు ఏకైక ఎంటర్‌టైన్‌మెంట్ టి.వి. అని.

బిజినెస్ ప్రమోషన్‌కి అదే మంచి యాడ్ మీడియం.

అందుకే పేరున్న కంపెనీలు, సంబంధం లేక పోయినా స్విమ్ సూట్‌లో వున్న మాడల్‌తో యాడ్ ఇప్పిస్తున్నారు.

"జూవెలరీ" యాడ్‌లో బ్లౌజుంటే అడ్డని, చిన్న గుడ్డ ముక్కని గుండెల మీద కప్పి 'నేచురల్'గా చూపే "ఆర్తి"లాల్స్.

సెక్స్ విజ్ఞానం పేరిట అందరూ మెలకువగా వుండే టైమ్‌లో, కలర్‌ఫుల్ కామెంట్రీతో కూడిన "కామ కలాపాలను" ప్రజంట్ చేసే మెడికల్ ప్రొఫెషనల్స్...

అఫ్‌కోర్స్, మేగజైన్స్ ఏమీ తక్కువ తినలేదు.

రాధా, కృష్ణల ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తూ అడిగింది వైదేహి.

"మై సన్, నీకు ఇష్టమైన హీరోయిన్ ఎవరు".

తడుముకోకుండా చెప్పాడు నవీన్ "బిపాషా బసు."

అతడి "స్పాంటేనిటీ"కి అంత అనుభవమున్న వైస్ ప్రిన్సిపలే ఆశ్చర్యపోయింది.

అత్యంత 'పొదుపు'గా బట్టలు వేసుకునే హీరోయిన్ పేరు అంత లేత వయస్సులోనే నవీన్‌కి తెలియడం.

ఏదేవే, ఇంటర్వ్యూ ముగిసింది. రాధా, కృష్ణలు ఊపిరి పీల్చుకున్నారు, ఎంతో రిలీవ్డ్‌గా.

ఒక ఫైవ్ స్టార్ మాస్టర్ నవీన్ చేతిలో పెట్టి, కంగ్రాట్స్ చెప్పింది సక్సెస్‌ఫుల్‌గా యల్.కె.జి.లో సీటు సంపాదించినందుకు, వైస్ ప్రిన్సిపాల్ వైదేహి.

మిగిలినవి, ఫైనాన్షియల్ ఫార్మాలిటీస్.

"మిస్టర్ కృష్ణా, కంగ్రాచ్యులేషన్స్. మీ అబ్బాయికి మా స్కూల్‌లో ఎల్.కె.జి.లో సీటు వచ్చింది. మీరు ఇతర ఫార్మాలిటీస్ పూర్తి చేస్తే, వచ్చే నెల పదవ తేదీ నుంచి క్లాసెస్‌కి పంపవచ్చు" అంది వి.పి., వైదేహి.

వివరాలు అడిగిన ఆ దంపతులకి, కళ్ళు తిరిగి నట్టనిపించింది.

అందుకు కారణం, అక్షరాలా పదిహేను వేలు కట్టమనడం.

కృష్ణ కొంచెం ధైర్యం తెచ్చుకుని "మేడమ్, అంత డొనేషనా?!" అని అడిగాడు, క్లారిఫికేషన్ కోసం.

స్పాంటేనియస్‌గా వైదేహి, "సారీ సర్! అది డొనే

షన్ కాదు. స్కూలు డెవలప్‌మెంట్ ఫీజు" అంది హుందాగా.

"ఏ రాయి అయితేనేం, పళ్ళూడటానికి" అను కుంది రాధ మనసులో.

ఎ నెసస్సరీ ఈవిల్.

ఉన్నంతలో కాస్త "మంచిది" అనబడుతున్న స్కూల్ ఇదే. కట్టేశాడు కృష్ణ.

"బైదవే, సర్ మేము యల్.కే.జీ. నుంచే ఎంసెట్‌కి ఫౌండేషన్ కోర్సు ప్రారంభిస్తాము. మీకు అర్థమయ్యే వుంటుంది, బయట వున్న కాంపిటీషన్. అందుకే అర్లీ స్టేజెస్ నుంచే ట్యూన్ చేయడం మొదలుపెడతాము" అంది వి.పి. వైదేహి, కాసింత గర్వంగా.

రాధా, కృష్ణలకు అర్థం కానిది ఒక్కటే.

"ఎంత ఎం.కాం. చదివినా, ఎంసెట్ అని కూడా పలకలేని పసికూనలకి ఫౌండేషన్ కోర్సా?!" అను కున్నాడు కృష్ణ, తనకెందుకు అర్థం కాలేదా అని అను కుంటూ.

పిదప కాలం, పిదప బుద్ధులు, అంటూ మెల్లగా మెటికలు విరిచింది, రాధ.

మొత్తంమీద దంపతుల పరిస్థితి, ఛానల్‌లో న్యూస్ రీడర్ ఎక్స్‌ప్రెషన్‌లా భావరహితంగా తయా రయ్యింది.

ఇంటికి వస్తూ, బైక్ మీద మాట్లాడుకున్నారు ఇద్దరూ.

"ఏవండీ, నేను ఉమన్స్ హాస్టల్లో వుండి యం.యస్.సి. వెలగబెట్టినప్పుడు కూడా ఇంత ఫీజు కట్టలేదు" అంది రాధ నర్మగర్భంగా.

అందుకు బదులుగా, కృష్ణ నవ్విన "పిచ్చి నవ్వు" చూసి ఇంకేం మాట్లాడలేదు, రాధ.

కాకపోతే, వారిద్దరికీ ఒక్క విషయం మాత్రం అంతుబట్టలేదు.

అందరు తల్లిదండ్రులలాగానే, తామిద్దరూ కూడా కొడుకు వషయంలో ఎంతో అలర్ట్‌గా వున్నామను కుంటూ కాలం గడిపేస్తున్నారు.

కాని, కొన్ని విషయాలు ఓవర్ లుక్ చేయబడు తున్నాయన్న మాట.

ఉదాహరణకు, "డైజీ డీ" గురించిన నవీన్ ఇంటర్ ప్రిటేషన్.

తెలుగు అక్షరాలకు వాడు చెప్పిన భాష్యం ఏమిటి?!

ఏమాత్రం పరిచయం లేని స్కూలు వాతావర ణంలో కూడా, నవీన్ అంత 'ముదురుగా' ఎలా మాట్లాడగలిగాడు.

విశ్లేషించి చూస్తే, తప్పు తమవైపు, తమలా గారం చేసే పేరెంట్స్ వైపు వున్నట్లు అనిపించింది.

అంటే, మొదట మన ప్రతి కదలికనూ, మేన రిజంను వాళ్లు అబ్జర్వ్ చేస్తారన్న మాట.

అంతేగాక, పొరపాటున మనం వాళ్ల ముందు బట్టలు మార్చుకుంటే, మన అనాటమీ అంతా వాళ్లు చక్కగా చూడగలుగుతున్నారు.

ఆ నిముషంలో వాళ్లు ఏమీ రియాక్ట్ అవక పోవచ్చు. అంతమాత్రం చేత అమాయకులని అను కోవడం పొరపాటు.

పది మందిలో వున్నప్పుడు చిన్న పిల్లలు మాట్లాడే మాటలు, వారి హావభావాలు మన పరువును నిలువునా తీసేస్తాయి.

అందుకే ప్రతి పేరెంట్ చాలా కాషస్‌గా మెలగాలి.

మన డ్రస్ కోడ్, మనం తెప్పించుకునే మేగజైన్స్, మనం చూసే ఛానల్స్, మనం వాడే భాష, ఇలా ప్రతిదీ వాళ్ల మీద ప్రభావం చూపే అవకాశముంది.

పిల్లల ఎదురుగా పబ్లిక్ రొమాన్స్ చూపే తల్లి దండ్రులు లేకపోలేదు.

ప్రేమ అన్నది ఒక ఎగ్జిబిట్ కాదు. అరవ సినిమాలో చూపించినట్టు, ఏ అన్నా వయస్సు వచ్చిన చెల్లెలిని వాటేసుకుని డైలాగులు చెప్పడు.

కోడి కూర తిన్నంత మాత్రాన, ఎముకలను మెడలో వేసుకోరు కదా?!

ఇదంతా గమనిస్తే, ఒక్క విషయం మాత్రం స్పష్ట మవుతుంది.

పిల్లల బిహేవియర్‌కి నూటికి నూరుపాళ్ళు, తల్లి దండ్రులదే బాధ్యత.

సూడో స్టేటస్, సూపిరియారిటీ కాంప్లెక్స్‌ల వంటి అవలక్షణాలు అలవడకుండా మనం ఎప్పటికప్పుడు జాగ్రత్తపడాలి.

ఇలా ఆలోచించిన రాధా, కృష్ణలకు తమ "ఇంటర్వ్యూ అనుభవం" తమ లాంటి ఎందరో పేరెంట్స్‌కి "ఐ ఓపనర్" కావాలని అనుకున్నారు.

ఎందుచేతనంటే, నవీన్ వున్న వయస్సులో నయానో, భయానో కరెక్ట్ చేయకపోతే, ఆ తరువాత ఎదురయ్యే పరిణామాలు తీవ్రంగా వుంటాయి.

ఆ క్షణంలో రాధా, కృష్ణల మనస్సులో మెదిలిన ఆలోచన ఒక్కటే,

"కిం కర్తవ్యం"?!